ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

బొంరాస్‌పేట, మే 15 : మండల పరిధిలోని కొత్తూర్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ గురువారం తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం తేమ శాతాన్ని పరిశీలించారు. అకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని అధికారులు, నిర్వాహకులకు సూచించారు.కార్యక్రమంలో డీఆర్‌డీఓ శ్రీనివాస్,డీసీఎస్‌ఓ మోహన్‌బాబు, డీఎంసీఎస్ మోహన్‌కృష్ణ, పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు..అండగా ఉంటాం

పరిగి, మే 15: చెరువులో ఈతకు వెళ్లి నీట మునిగి మృతి చెందిన పరిగి మండలం మిట్ట కోడూర్‌కు చెందిన బాలుడు వినయ్ కుటుంబాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పరామర్శించారు. ఆ కుటుంబానికి ఆయన ధైర్యం చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు. వినయ్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల శ్యాంసుందర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్, మాజీ ఎంపీపీ అరవిందరావు, మాజీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎ.సురేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, సీనియర్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సయ్యద్‌పల్లి వెంకటయ్య, మాణిక్యం తదితరులు ఉన్నారు. అంతకుముందు పరిగి పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ వెంకట్ నర్సింహులు కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు వెంకట్ నర్సింహులు అనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున మృతిచెందగా ఆయన పార్థివ దేహానికి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి నివాళులర్పించారు.

దుద్యాల పోలీస్‌స్టేషన్ భూమి పరిశీలన

బొంరాస్‌పేట, మే 15 : జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి దుద్యాల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న పోలీస్ స్టేషన్ భూమిని పరిశీలించారు. దుద్యాల గేట్ సమీపంలో సర్వే నంబర్ 1090లో 2 ఎకరాల 18గంటల భూమిని పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం కేటాయించారు. క్షేత్రస్థాయిలో భూమిని పరిశీలించి పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం అవసరమైన సూచనలను అయన చేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్ఐ యాదగిరి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మెలో ఉపాధి హామీ కూలీలు పాల్గొనాలి

పరిగి, మే 15 : ఈనెల 20వ తేదీన జరిగే సమ్మెలో ఉపాధిహామీ కూలీలు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య కోరారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పరిగిలో సమ్మె కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు పెంచాలని, ఆహార భద్రత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు మే 20వ తేదీన అఖిల భారత సమ్మెకు మద్దతుగా వ్యవసాయ కార్మికులు, ప్రజలు ఈ సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హబీబ్, సత్యయ్య, రఘురాం, సత్యయ్య, లాలప్ప పాల్గొన్నారు.

పంట మార్పిడితో అధిక దిగుబడి

కరపత్రాన్ని విడుదల చేస్తున్న నాయకులు, అధికారులు

యాలాల, మే15: పంట మార్పిడి పద్ధతిని వినియోగిస్తే అధిక దిగుబడిని పొందవచ్చని పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. రైతులు సేంద్రియ ఎరువులనే వాడాలన్నారు. రసాయనిక ఎరువుల వాడకం ద్వారా భూసారం తగ్గి పంట దిగుబడి తగ్గడమే కాకుండా మిత్ర పురుగులు, వాన పాములు నశించి పోయే ప్రమాదం ఉందన్నారు. విత్తన కొనుగోళ్ల సమయంలో రైతులు గుర్తింపు డీలర్ వద్ద కొనుగోలు చేయడంతో పాటు, రసీదు తప్పకుండా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాధికారి శ్వేత, శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు

మా ఊరి రోడ్డుకు మోక్షమెప్పుడో ?

- ప్రభుత్వానికి ఎర్రగడ్డపల్లి గ్రామస్తుల ప్రశ్న
- గుంతల రోడ్డుతో అవస్థలు పడుతున్న జనం

రోడ్డు మధ్యలో గుంతలలో నిలిచిన నీరు

పరిగి, మే 15: పరిగి మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగడ్డపల్లికి రోడ్డుకు ఎప్పుడు మోక్షం కలుగుతుందని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గ్రామ పంచాయతీగా కొనసాగినప్పటి నుంచి పరిగి పరిధిలో గల ఎర్రగడ్డపల్లి, సుల్తాన్‌నగర్‌లకు గతంలో చాలా ఏండ్ల క్రితం రోడ్డు నిర్మాణం చేపట్టారు. రోడ్డుపై ఎర్రగడ్డపల్లి, సుల్తాన్‌నగర్, నారాయణపూర్, లక్ష్మీదేవిపల్లి గ్రామాల వారు రాకపోకలు సాగించేందుకు ఇదే రహదారి అనువైనది. అనేక ఏండ్ల క్రితం నిర్మాణం చేపట్టిన రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన రూ.25కోట్లతో మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపన సైతం చేపట్టారు. ప్రభుత్వం మారడంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావచ్చినా ఇప్పటికీ రోడ్డు నిర్మాణానికి మోక్షం లభించడం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పరిగి నుంచి ఎర్రగడ్డపల్లి వరకు సుమారు కిలోమీటరుకు పైగా దూరం రోడ్డును డబుల్ రోడ్డుగా వేయాలని ప్రతిపాదించారు. ఈ మేరకు నిధుల కేటాయింపు జరిగింది. కానీ టెండర్లు పిలిచే లోపు ఎన్నికలు రావడంతో ఆగిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు తాము తెచ్చామని అధికార పార్టీ నాయకులు చెప్పుకోవడం తప్ప మరోటి లేకుండాపోయింది. కనీసం వచ్చిన నిధుల ఖర్చుకు సంబంధించి టెండర్లు సైతం పూర్తి చేయలేని దుస్థితి నెలకొంది. ఇటీవల టెండర్లు పిలిచినా, ఏదో తప్పిదం జరిగిందంటూ మళ్లీ టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలవనున్నట్లు సమాచారం.

పరిగి పట్టణం నుంచి సుమారు కిలోమీటరుకు పైగానే దూరం ఉన్నటువంటి ఎర్రగడ్డపల్లి రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వర్షాకాలం అటుంచి మండు వేసవిలో సైతం ఆ చుట్టుపక్కల ఇండ్ల మురికినీరు ఈ రోడ్డుపై ప్రవహించడం గమనార్హం. అనునిత్యం రద్దీగా ఉండే ఈ రహదారికి ఇరువైపుల ప్రత్యేకంగా మురికికాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో పలుచోట్ల రోడ్డు పక్కనే మురికినీరు ప్రవహిస్తుంది. కొన్నిచోట్ల గుంతలు మరింత పెద్దగా ఏర్పడ్డాయి. ఈ గుంతలలో నిలిచిన నీటిలో నుంచే వాహనాల రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ రోడ్డు నిర్మాణంపై పలుమార్లు ఎమ్మెల్యేను అడిగితే త్వరలోనే రోడ్డు వేస్తామనే సమాధానం వస్తుంది తప్ప రోడ్డు నిర్మాణం జరగడం లేదని గ్రామస్తులు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో డబుల్ రోడ్డుగా నిర్మాణం చేపట్టాలని నిర్ణయించగా ప్రస్తుతం సింగిల్ రోడ్డుగానే వేయనున్నట్లు సమాచారం. ఈ విషయం సైతం క్లారిటీ లేకపోవడం, అధికారులెవరు నోరు మెదకపోవడం గమనార్హం. తాము ఎన్ని రోజులు ఈ గుంతల రోడ్డుపై నుంచి రాకపోకలు సాగిం చాలని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా వెంటనే టెండర్లు పూర్తి చేసి ఎర్రగడ్డపల్లి, సుల్తాన్‌నగర్ వరకు రోడ్డు నిర్మాణంతోపాటు ఇరువైపుల మురికికాలువల నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. పరిగి పట్టణం విస్తరించి రెండుమూడు సంవత్సరాలలోనే ఎర్రగడ్డపల్లి వరకు ఇళ్ల నిర్మాణాలు జరగనున్నందున ఈ రోడ్డుకు ప్రాధాన్యత ఇచ్చి డబుల్ రోడ్డు వేయాలని పేర్కొంటున్నారు.

రోడ్డు పక్కన మురికినీరు ప్రవహిస్తున్న దృశ్యం

బాలుడిపై వీధి కుక్కలదాడి

బొంరాస్‌పేట, మే 15 : వీధి కుక్కల దాడిలో దేశంత్ (6) అనే బాలుడికి తీవ్ర గాయలైన ఘటన మండల పరిధిలోని కాకర్లగండి తండాలో చోటుచేసుకుంది. బాలుడి తండ్రి రవినాయక్ తెలిపిన వివరాల ప్రకారం పరిగి పట్టణం నుంచి సొంత గ్రామమైన కాకర్లగండి తండాకు కారులో కుటుంబంతో కలిసి గురువారం ఉదయం బయలుదేరాడు. మార్గమధ్యలో తాగునీటి కోసం గడిసింగపూర్ గేట్ దగ్గర కారు ఆపాడు. కారులో నుంచి కిందకు దిగిన తన కుమారుడు దేశంత్‌పై ఒక్కసారిగా వీధి కుక్కలు దాడిచేశాయన్నారు. బాలుడిని పరిగి ఆసుపత్రికి తీసుకెళ్లి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు తెలిపారు.

వడ్ల ట్రాక్టర్ పట్టివేత

కొడంగల్,మే 15: కొడంగల్ మండలం రావులపల్లిలో ఉన్న రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టు దగ్గర వ్యవసాయశాఖ అధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అక్రమంగా తరలిస్తున్న వడ్ల ట్రాక్టర్‌ను అధికారులు పట్టుకున్నారు.కర్ణాటక రాష్ట్ర సరిహద్దు గ్రామాల నుంచి రాష్ట్రంలో అమ్మడానికి తీసుకువస్తున్న వడ్ల ట్రాక్టర్‌ను చెక్‌పోస్టు తనిఖీలలో ఎలాంటి పత్రాలు లేనందున పట్టుకున్నట్లు ఎఈఓ ఐసాక్ హెరాల్డ్ తెలిపారు. ట్రాక్టర్‌లో సుమారుగా ఐదు వందల బస్తాల వడ్లు ఉన్నాయని అక్రమంగా తరలిస్తున్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ చేసుకొని తిరిగి కర్ణాటకకు పంపించినట్లు తెలిపారు. కర్ణాటక రాష్ట్ర సరిహద్దు గ్రామాల రైతులు తమ వడ్లను తెలంగాణకు తీసుకురావద్దు అని సూచించారు. తనిఖీలలో ఎఎస్ఐ ఎల్లప్ప,పోలీస్ సిబ్బంది శ్రీకాంత్, శంకర్ పాల్గొన్నారు.

నేడు అంబేద్కర్ విగ్రహావిష్కరణ

పూడూరు, మే 15: పూడూరు మండలం కెరవెళ్లి గ్రామంలోని యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ఏర్పాటు చేసినట్లు యువజన సంఘాల మండల నాయకుడు ఎ.వెంకటయ్య ఓ ప్రకటనలో తెలిపారు. తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.మహేశ్‌రెడ్డి, జిల్లాలోని ఆయా ప్రాంతాల యువజన సంఘాల సభ్యులు, మేధావులు, ఉద్యోగ సంఘాల నాయకులు హాజరవుతారని తెలిపారు.

నేడు ర్యాలీ

దోమ, మే 15: జాతీ య డెంగ్యూ నివారణ దినోత్సం సందర్భంగా శుక్రవారం డెంగీ నివారణపై అవగహన సమా వేశం తో పాటుగా దోమ గ్రామంలోని వీధుల గుండా ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవ గాహన కల్పించడం జరుగుతుందని పీహెచ్‌సీ ఎంపిహెచ్‌వో ప్రభులింగం తెలిపారు.

విశిష్ట గుర్తింపు సంఖ్యతో అనేక ప్రయోజనాలు

రైతుల వివరాలు నమోదు చేస్తున్న ఏవో తులసి

కొడంగల్, మే 15 : రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ పథకాల అమలులో కీలకం అయినటువంటి రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియను రుద్రారం, పర్సపూర్ రైతువేదికలలో ప్రారంభించినట్లు ఏవో తులసి తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈ ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన వివరాలను వ్యవసాయశాఖకు అందించాలన్నారు. పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, మొబైల్ నంబర్‌ను మీ క్లస్టర్ ఏఈఓల దగ్గర నమోదు చేసుకోవాలన్నారు. మొబైల్ నంబర్‌కు నమోదు చేసే సమయంలో మూడు ఓటీపీలు వస్తాయని వాటిని ఏఈఓలకు అందిస్తే మీకు 11అంకెలతో కూడిన విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేయబడుతుందని తెలిపారు. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టే అనేక సంక్షేమ పథకాల అమలులో పారదర్శకంగా ఉండేందుకు ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య ఎంతో కీలకం కానుందన్నారు. పీఎం కిసాన్ నిధులు విడుదల కావాలంటే ఈ 11 సంఖ్యల విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా రైతులు నమోదు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు శ్రీపతిరెడ్డి,రాజు రాథోడ్,అశ్విని, రైతులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి అండగా..

బొంరాస్‌పేట్,మే 15 : మండల పరిధిలోని నాందార్‌పూర్ గ్రామానికి చెందిన చిన్ననాటి స్నేహితుడు మృతి చెందడంతో స్నేహితులు అందరూ కలిసి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌదర్‌పల్లిలో 2008-09 బ్యాచ్‌కు చెందిన పాలేపల్లి విజయ్‌కుమార్ గౌడ్ మృతి చెందడంతో రూ.12వేలు ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యలకు అందజేసి మీ కుటుంబానికి అండగా మేమున్నాం అంటూ భరోసా కల్పించారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు బాధితులకు అందజేత

యాలాల,మే15: మండల పరిధిలో సెల్‌ఫోన్‌లను పోగొట్టుకొన్న ఐదుగురి ఫోన్‌లను రికవరీ చేసి గురువారం ఎస్‌హెచ్‌ఓ గిరి బాధితులకు అందజేశారు. అ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అందుకొన్న పిర్యాదులతో బాధితులు కోల్పోయిన మొబైల్ పోన్‌లను కనిపెట్టి రికవరీ చేశామన్నారు. మొబైల్ ఫోన్‌లను పోగొట్టుకొన్న బాధితులు వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో అన్‌లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను ఖచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుంచి తిరిగి వారి మొబైల్ పోన్‌లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా తమ మొబైల్ దొంగలించబడినా, పోగొట్టుకున్నా వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్‌లను పొందవచ్చని తెలిపారు.



మర్పల్లి, మే 15: మండలంలోని వీర్లపల్లి గ్రామంలో రెండో రోజు గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన నిర్వహించారు.. ఉదయం నుంచి విగ్రహమూర్తులకు అభిషేకం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించార్లు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడువాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ లలితా రమేశ్, మండల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్నదాతల చెంతకే అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ ఆర్డీవో వాసుచంద్ర

ధారూరు, మే 15: భూ సమస్యలు లేని మండలంగా ధారూరు మండలాన్ని తీర్చిదిదేందుకు అధికారుల కృషి ఉంటుందని వికారాబాద్ ఆర్డీవో వాసుచంద్ర అన్నారు. గురువారం మండల పరిధిలోని మోమిన్‌కలాన్, మోమిన్‌ఖుర్దు, అంతారం గ్రామాల్లో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నదాతల చెంతకే అధికారులు వచ్చి సమస్యలను పరిష్కరిస్తారన్నారు. మూడు బృందాలుగా నిర్వహించే భూ భారతి రెవెన్యూ సదస్సులకు గ్రామాల వారీగా మొత్తం 59 దరాఖాస్తులు వచ్చినట్లు ధారూరు తహసీల్దార్ సాజిదాబేగం తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్లు శ్రీనివాస్, దీపక్ సంసాన్, డిప్యూటీ తహసీల్దార్లు విజయేందర్, అనిల్‌బాబు, అధికారులు మహేశ్, ప్రకాష్, శ్రీహరి, గోవర్ధన్, శ్వేతా, ఎంపీ హనుమంతు, నరేందర్, సాయికిరణ్, మాధవరెడ్డి, నరేష్, జగదీష్, రవి కిషోర్, స్వప్న, శ్రీనివాస్, శివయ్య, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

గుర్తు తెలియని జంతువు దాడిలో లేగదూడ మృతి

కులకచర్ల, మే 15: మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన గుండు మల్లవెంకటయ్య పొలం దగ్గర కట్టేసిన లేగ దూడపై గురువారం తెల్లవారు జామున గుర్తు తెలియని జంతువు దాడి చేసి చంపితిన్న విషయాన్ని గమనించినట్లు గ్రామస్తులు తెలిపారు. కాగా చిరుత దాడితోనే తన లేగ దూడ మృతి చెందినట్లు రైతు పేర్కొంటున్నాడు. తమ గ్రామ పరిధిలో చిరుత సంచరిస్తుందని...తాము కల్లారా చూశామంటూ తెలియజేస్తున్నారు. కాగా వారం రోజుల కిందట అక్కడే దగ్గరలో ఉన్న లాల్ సింగ్ తండాలో లేగదూడ గుర్తుతెలియని జంతువుదాడిలో మృతి చెందింది. దీంతో చిరుత సంచారం చేస్తున్నట్లు భయాందోళనలు మొదలై నట్లు గ్రామస్తులు తెలిపారు. దీనిపై అటవీ అధికారులు స్పందించాలంటున్నారు.

ఆర్థిక సాయం అందజేత

మర్పల్లి, మే 15 : మండలంలోని కల్‌ఖోడా గ్రామంలో సుంకి మానయ్య గురువారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందాడు.. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి ఆయన అత్యక్రియల కోసం రూ.5 వేలు పంపించారు. నాయకులు శివకుమార్, వెంకటేశం గ్రామస్తులతో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి నగదును అందజేశారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నీల సంగమేశ్వర్ తండ్రి నీల కృష్ణయ్య వయస్సు 42 సం॥లు, వృత్తి : వ్యాపారము, నివాసము 2-38/A, రాబీర్యల గ్రామం, జిల్లేడు చౌదరిగూడ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాదించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఇట్టి యొక్క ఆస్తిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచి నందు సంప్రదించగలరు, లేనిచో ఈ యొక్క ఆస్తిపై ఎటువంటి వివాదాలు లేకుండా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.

ఆస్తి షెడ్యూల్ : - ఓపెన్ భూమి ప్లాటు నెం.7, విశాలమైన 165.00 చదరపు గజములు, 137.96 చదరపు మీటర్లు, సర్వే నెం.141/A, 141/AA,(L.P.313/2017/HRO.H1) ఎ.ఆర్. కాలనీ, జిల్లేడు చౌదరిగూడ గ్రామ పంచాయితి, చౌదరిగూడ మండలం, రంగారెడ్డి సబ్ రిజిస్ట్రార్, ఫరూఖ్‌నగర్. **హద్దులు : - ఉత్తరము:** ప్లాటు నెం.8, **దక్షిణము:** ప్లాటు నెం.6, **తూర్పు :** ప్లాటు నెం.4, **పడమర :** 33'-00" వెడల్పు రోడ్డు.

బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ,
షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

పరిగి, మే 15: సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పరిగి మండల విద్యాధికారి గోపాల్ సూచించారు. గురువారం పరిగి మండలం బసిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో కొన సాగుతున్న సమ్మర్‌క్యాంపును ఎంఈవో సందర్శించారు. విద్యార్థులు సమ్మర్ క్యాం పును సద్వినియోగం చేసుకునేలా వారి తల్లిదండ్రులు తప్పనిసరిగా విద్యార్థులను పంపించా లన్నారు. మంచి ఆటపాటలతో, క్విజ్ పోటీలతో చురుకుగా తయారయ్యేలా మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో సమ్మర్ క్యాంపు కొనసాగుతుందని చెప్పారు. పాఠ్యాంశాల విషయ అవగాహన ఎలా ఉన్నది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOST

★**I, SUMERA BANU** D/o. M.A.Kabeer, R/o. H.No. 1-113, Kodangal (V&M), Vikarabad Dist., T.G. I have lost my SSC Memo bearing Rool No. 0339164, ZPHS High School (Girls), Kodangal, Year Passed June 2007, While Shifting my house on 25-04-2025. If anybody found please **Cont: 9966729349**
NT-VAMSHI

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నిరుపయోగంగా ప్రభుత్వ భవనాలు

తహసీల్దార్ కార్యాలయం పక్కనే వృథాగా ఉన్న భవనం

కులకచర్ల, మే 15: ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనాలు నిరుపయోగంగా మారాయి. వివిధ శాఖలకు ప్రత్యేక భవనాలు ఉండాలనే ఉద్దేశంతో నిర్మించిన భవనాలు ఉపయోగంగా లేక పోవడం వలన శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. మండలంలో వివిధ కార్యకలాపాలు నిర్వహించేందుకు భవనాలు నిర్మిస్తే శిథిలావస్థకు చేరడంతో అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. మండల కేంద్రంలోని మండల తహసీల్దార్ కార్యాలయం పక్కనే ఉన్న భవనాలు వాడుకలో లేక పోవడంతో నిరుపయోగంగా మారాయి. గతంలో ఎన్‌సీఎల్‌పీ క్యాంపు నిర్వహించే ఈ భవనం మూడు సంవత్సరాల వృథాగా ఉంది. ఎన్‌సీఎల్‌పీ క్యాంపు నిర్వహించే సమయంలో భవనంలో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. భవనం పైన రెండులక్షల వ్యయంతో హీట్, కూల్ వాటర్ పరికరాలను కూడా ఏర్పాటు చేశారు. క్యాంపు తీసివేసిన నాటి నుంచి భవనం వృథాగానే ఉంది. అప్పటి నుంచి అధికారులు భవనాన్ని మరేవిధమైన కార్యాలయానికి ఉపయోగించక శిథిలావస్థకు చేరుకుంది. భవనం పక్కనే మరో భవనం వృథాగా ఉంది. నిరు పయోగంగా ఉన్న భవనాలు ఉపయోగంలోకి తీసుకువచ్చి ప్రభుత్వ విభాగాలలో కార్యాలయాలు లేని శాఖలకు కేటాయిస్తే బాగుంటుందని పలువురు మండల ప్రజలు పేర్కొన్నారు.

ఉపయోగంలోకి తీసుకురావాలి..

తహసీల్దార్ కార్యాలయం పక్కన నిరుపయోగంగా ఉన్న భవనాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలి. . ఏదైనా ఒక శాఖకు ఈ భవనాన్ని కేటాయిస్తే ఆశాఖ అధికారులకు ఉప యోగకరంగా ఉంటుంది. ఏశాఖకు కేటాంయించనిచో కనీ సం యువజన సంఘాలకైనా అప్పగిస్తే బాగుంటుంది. ఈ విషయంపై అధికారులు, నాయకులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. –నాగని బిచ్చయ్య, కులకచర్ల

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి
తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962